విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, మంగళవారం 9, ఏప్రిల్ 2024

మైనర్ బాలికలపై అఘాయిత్యాలకు పాల్పడితే చట్టం నుంచి ఎవరూ తప్పించుకోలేదు

ఎస్పీ అమిత్ బర్దర్ ..

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం : మైనర్లపై అఘాయిత్యాలకు పాల్పడితే చట్టం చేతిలో ఎవరూ తప్పించుకోలేరని జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ పేర్కొన్నారు. చిన్నారులపై అత్యాచారాలకు పాల్పడే కామాంధులకు కనువిప్పు అయ్యేలా గౌరవ ఫోక్సో కోర్టు తీర్పు వెలువరించింది. కన్న కూతురిపై అత్యాచారానికి ఒడిగట్టిన కామాందుడికి జీవితఖైదు... రూ. 2,500/- జరిమాన విధించడంతో పాటు బాధితురాలికి రూ. 5 లక్షల పరిహారం చెల్లించాలని ఫోక్సో కోర్టు తీర్పు వెల్లడించింది. వివరాలు.. 04-07-2020వ తేదీన... తాడిపత్రి పట్టణానికి చెందిన 13 సంవత్సరాల బాలికపై స్వయాన ఆ అమ్మాయి తండ్రి మద్యం మత్తులో అత్యాచారం చేశాడు. తాడుతో ఆ బాలిక చేతులు, కాళ్లు కట్టేసి అఘాయిత్యం చేశాడు. పొలం పనులకు వెళ్లిన ఆ అమ్మాయి తల్లి ఇంటికొచ్చాక జరిగిన అత్యాచారం గురించి ఏడుస్తూ వివరించింది. బాధితురాలి తల్లి పిర్యాదు మేరకు తాడిపత్రి అర్బన్ పోలీసు స్టేషన్లో అప్పటి సి.ఐ తేజోమూర్తి కేసు క్రైం నంబర్ 567/2020 యూ/ఎస్ 342,376,506 ఐపీసీ సెక్షన్ 5, 6 పోక్సో యాక్ట్ నమోదు చేశారు. అప్పటి తాడిపత్రి డీఎస్పీలు ఏ .శ్రీనివాసులు, వెంకట శివారెడ్డి (ప్రస్తుత సడీపీవో ఏటీపీ రూరల్) ఈ కేసును దర్యాప్తు చేసి, విచారణ అనంతరం స్పెషల్ ఫోక్సో కోర్టులో చార్జిషీటు దాఖలు చేశారు. కోర్టు వారు,14 మంది సాక్షులను విచారించి నేరం రుజు వైనందున సోమవారం జడ్జి రాజ్య లక్ష్మి నిందితుడికి జీవిత ఖైద జైలు శిక్ష, రూ.2500 జరిమానా విధించారు. బాధితు రాలికి రూ.5 లక్షల పరిహారం చెల్లించేలా తీర్పు వెలువరించారు. ఈ కేసులో ఎస్పిఎల్ పీపీ విద్యా పతి ప్రాసిక్యూషన్ తరపున వాదించారు. మైనర్ బాలికపై అత్యాచారానికి పాల్పడిన నిందితుడికి సరైన శిక్ష పడేలా దర్యాప్తు చేసిన అప్పటి తాడిపత్రి డీఎస్పీలు ఎ.శ్రీని వాసులు, బి.వి శివారెడ్డిలను, ఎస్పిఎల్ పీపీ విద్యాపతి లను ఎస్పీ అభినందించారు. కోర్టు లైజన్ ఆఫీసర్ ఏఎస్ఐ . శ్రీనివాసులు, కోర్టు హెడ్ కానిస్టేబుల్ శ్రీని వాసులు, కోర్టు కానిస్టేబుళ్లు ఈ.నాగార్జున, రజాక్, ప్రాసెస్ పీసీ. రాజశేఖర్‌లు సాక్షులను సకాలంలో హాజరు పరచి, నిందితులకు శిక్ష పడేందుకు కృషి చేశారు. గౌరవ రాష్ట్ర డీజీపీ కె.వి.రాజేంద్రనాథ్‌రెడ్డి ఉత్తర్వుల మేరకు కన్విక్షన్ బేస్డ్ పోలీసింగ్‌కు ప్రాధాన్యత ఇస్తున్నామని.. చిన్నారు లపై అఘాయిత్యాలకు పాల్పడితే కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు.

ఎన్నికల అబ్జర్వర్ల రాక దృష్ట్యా ఏర్పాట్లను చేపట్టాలి

- జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ వినోద్ కుమార్..

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం : ఎన్నికల అబ్జర్వర్లు త్వరలో జిల్లాకు రానున్నారని, ఈ నేపథ్యంలో అన్ని ఏర్పాట్లను ముందుగానే చేపట్టాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ వినోద్ కుమార్.వి (ఐఏఎస్) ఆదేశించారు. సోమవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లాకు ఎన్నికల అబ్జర్వర్‌ల రాక నేపథ్యంలో సంబంధిత నోడల్ అధికారులు, లైజన్ అధికారులు, తదితర అధికారులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ సాధారణ ఎన్నికల కోసం త్వరలో జనరల్ అబ్జర్వర్, ఎక్స్పెండిచర్ అబ్జర్వర్, పోలీస్ అబ్జర్వర్ లు జిల్లాకు రానున్నారన్నారు. జిల్లాలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలకు, పార్లమెంట్ నియోజక వర్గానికి సంబంధించి ప్రొఫైల్స్, రిపోర్టులను, సమాచారాన్ని సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. అబ్జర్వర్లు ఎన్నికల కమిషన్ ఆఫ్ ఇండియా వారికి అన్ని రిపోర్టులను అంది స్తారన్నారు. అబ్జర్వర్ల కోసం ఏర్పాటు చేసిన అధికారులు ఎట్టి పరిస్థితుల్లోనూ ఆలస్యం కాకుండా రిపోర్టులను సకాలంలో అందించాలన్నారు. సమావేశానికి రాని వారికి నోటీసులు జారీ చేయాలన్నారు. ఫిర్యాదులు రాకుండా అన్ని రిపోర్టులను సిద్ధం చేయాలన్నారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్, జెడ్పీ సీఈవో వైఖోమ్ నిదియాదేవి, డిఆర్ఓ జి.రామకృష్ణారెడ్డి, లైజన్ అధికారులు పాల్గొన్నారు.

వడదెబ్బపై గ్రామంలో ఇంటింట అవగాహన

విశాలాంధ్ర-బొమ్మనహాల్ : మండలంలోని శ్రీధర్ గట్ట గ్రామంలో వైద్యాధికారి కుమార్‌రాజు ఆదివారం గ్రామ వీధుల్లో తిరుగుతూ వృద్దులకు, చిన్నారులకు, బాలింతలకు వడదెబ్బపై తీసుకోవలసిన జాగ్రత్తలు , ఆరోగ్య సూచనలు చేశారు. నీడలో గాలి తగులు ప్రదేశంలో ఉండాలని ,పొలం పనులు ఉదయం 11 గంటలకు ముగుంచు కుని ఇంటికి వెళ్ళాలని, ద్రవ పదార్థాలు మజ్జిగ ,నిమ్మరసం, ఓఆర్ఎస్ తాగాలని, తల తిరగడం, తలనొప్పి, శరీరం చల్ల బడడం వాంతులు, విరేచనాలు వడదెబ్బ లక్షానాలని, వెంటనే రోగిని ఆసుపత్రికి తరలించాలని తెలియజేశారు. కార్యక్రమంలో డాక్టర్ కుమార్ ఆరోగ్య కార్యకర్త వెంకటరమణ ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

ఉరవకొండలో విశాలాంధ్ర పుస్తక ప్రదర్శన...

విశాలాంధ్ర-ఉరవకొండ : విశాలాంధ్ర విజ్ఞాన సమితి వారు సమాజానికి ఉపయోగపడే ఎన్నో రకాల పుస్తకాలను ప్రచురించి, పుస్తక ప్రదర్శన పెట్టడం అభినందనీయమని పలువురు పాఠకులు పేర్కొన్నారు. సోమవారం ఉరవకొండలో విశాలాంధ్ర మొబైల్ పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేశారు. పాఠకులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పుస్తకాలు చదవడం అలవాటు చేసుకోవాలని సూచించారు. పుస్తకం మంచి నేస్తమని చెప్పుకొచ్చారు. నిర్వాహకులు ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ మరో రెండు రోజులపాటు ఉరవకొండలో విశాలాంధ్ర పుస్తక ప్రదర్శన ఉంటుందని తెలిపారు. విద్యార్థిని విద్యార్థులకు, నిరుద్యోగులకు, విశ్రాంతి ఉద్యోగులకు, వీటితో పాటు భక్తి పుస్తకాలు, పురాణాలకు సంబంధించిన పుస్తకాలు విజ్ఞా నాన్ని పెంపొందించేం దుకు ఉపయోగపడి ఎన్నో పుస్తకాలు అందు బాటులో ఉన్నాయని, ఈ అవకాశాన్ని పాఠకులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

టీడీపీలోకి భారీ చేరికలు...

విశాలాంధ్ర-పామిడి: ఎన్నికలకు సమయం దగ్గర పడుతుండటంతో టీడీపీలోకి చేరికల హెరారు కొనసాగుతోంది. తాజాగా మాజీ మంత్రి టీడీపీ గుంతకల్లు నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి గుమ్మనూరు జయరాం ఆధ్వర్యంలో పామిడి మండలం పరిధిలోని నెమల పల్లె గ్రామం చెందిన వైసీపీ నాయకులు కార్యకర్తలు 100 మంది గుంతకల్లు పట్టణం కసాపురం రోడ్డు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సోమవారం తెలుగుదేశం పార్టీలో చేరారు. జయరాం మాట్లాడుతూ తెలుగుదేశంపార్టీ విధానాలు నచ్చి అనేక మంది ఇతర పార్టీల నాయకులు, కార్యకర్తలు.. తమ పార్టీలో చేరుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో బోల్లు శ్రీనివాసులురెడ్డి, గౌస్ పీరా, ధనుంజయ, సుంకన్న, గోపాల్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

కౌంటింగ్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్‌లలో కట్టుదిట్ట ఏర్పాట్లు చేపట్టాలి

ఎన్నికల కమిషన్ నిబంధనలను పాటించాలి
జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి డాక్టర్ వినోద్ కుమార్

విశాలాంధ్ర, అనంతపురం విద్య : సాధారణ ఎన్నికల కోసం జేఎన్టీయూలో ఏర్పాటు చేస్తున్న కౌంటింగ్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్ లలో కట్టుదిట్టంగా ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ వినోద్ కుమార్.వి (ఐఏఎస్) ఆదేశించారు. సోమవారం అనంతపురం నగరంలోని జేఎన్టీయూలో సాధారణ ఎన్నికల దృష్ట్యా ఏర్పాటు చేస్తున్న కౌంటింగ్ కేంద్రాలను, స్ట్రాంగ్ రూమ్ లను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల కమీషన్ నిబంధనలను పరిశీలించి కౌంటింగ్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్ లలో ఏర్పాట్లను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఆయా చోట్ల చేపడుతున్న వివిధ పనులను తొందరగా జరిగేలా చూడాలన్నారు. అన్ని చోట్లా విద్యుత్ సౌకర్యం, సీసీటీవీ కెమెరాలు ఉండాలని, బ్యారికేడింగ్ ఏర్పాటు చేపట్టాలని ఆదేశించారు. కౌంటింగ్ కేంద్రాల్లో చిన్న టేబుల్స్ ఏర్పాటు చేయాలని, అభ్యర్థులు ఎలా వస్తారు, ఏజెంట్లు వెళ్లేందుకు, టేబుల్స్ ఏర్పాటుకు, ఇతర అన్ని ఏర్పాట్ల పూర్తికి చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్నికల కమీషన్ సూచనల ప్రకారం ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు. కౌంటింగ్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్‌లలో ఏర్పాట్ల విషయమై ముందుగా మాక్ డ్రిల్ చేయాలన్నారు. ఎలాంటి చెట్లను తొలగించకుండా కౌంటింగ్ కేంద్రాల వద్ద రిసెప్షన్ సెంటర్ ఏర్పాటు కోసం చర్యలు తీసుకోవాలన్నారు. కళ్యాణదుర్గం, శింగనమల, తాడిపత్రి, తదితర నియోజకవర్గాలకు చెందిన కౌంటింగ్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్‌లకు సంబంధించి ఏర్పాట్లను మ్యాప్ ద్వారా అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో జేసీ కేతన్ గార్గ్, జిల్లా పరిషత్ సీఈవో వైఖోమ్ నిదియా దేవి, నగర పాలక సంస్థ కమిషనర్ మేఘ స్వరూప్, డీఆర్ఓ జి.రామకృష్ణా రెడ్డి, రిటర్నింగ్ అధికారులు జి.వెంకటేష్, రాణిసుస్మిత, వెన్నెల శ్రీను, కరుణ కుమారి, వి.శ్రీనివాసులు రెడ్డి, వసంతబాబు, రాంభూపాల్ రెడ్డి, ఆర్అండ్బి ఎస్ఈ ఓబుల్ రెడ్డి, సివిల్ సప్లయ్ డీఎం రమేష్‌రెడ్డి, తహసీల్దార్ శివరామిరెడ్డి, సర్వేయర్ ప్రతాప్ పాల్గొన్నారు..

జగనన్నకే జనం మద్దతు

అన్ని వర్గాలకు న్యాయం చేసిన ఏకైక పార్టీ వైసీపీ : ఎమ్మెల్యే అభ్యర్థి వీరాంజనేయులు

విశాలాంధ్ర-శింగనమల: ప్రజలందరి మద్దతు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికే ఉందని, అన్నీ వర్గాలకు న్యాయం చేసిన వైసీపీ గెలుపు ఖాయమని శింగనమల ఎమ్మెల్యే అభ్యర్థి ఎం. వీరాంజనేయులు అన్నారు. నార్పల మండలం నర్సాపురం, ఎస్ టీ కాలనీ, నిలితొట్టిపల్లి, దుగుమర్రి, తుంపెర, గంగనపల్లి, గ్రామాలలో మన ఊరికి మన వీరా కార్యక్రమంలో భాగంగా గడపగడపకు ఎన్నికల ప్రచారాన్ని పార్టీ శ్రేణులతో కలసి ఆయన చేపట్టారు.గ్రామాల్లోని స్థానికులు శాలువాలతో సత్కరించి ఘన స్వాగతం పలికారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరిస్తూ, ఐదేళ్లలో ముఖ్యమంత్రి జగనన్న చేసిన అభివృద్ధిని, అందించిన సంక్షేమాన్ని వివరించారు. ఈ సంక్షేమం ఇలానే కొనసాగలంటే జగన్మోహన్ రెడ్డిని మళ్ళీ ముఖ్యమంత్రిగా మనమంతా గెలిపించుకోవాలని కోరారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. వీరాంజనేయులు మాట్లాడుతూ.జగనన్న పాలనలో సమాజంలో అన్నీ వర్గాలకు సమన్యాయం జరుగుతోందన్నారు. అందుకే అన్ని సామాజిక వర్గాల వారుఆయనకు అండగా నిలబడుతున్నారని తెలిపారు. చంద్రబాబు నాయుడు ఎన్ని దుష్ప్రచారాలు చేసినా ప్రజలు వాస్తవాలను గమనిస్తున్నారని, తమకు నిజమైన మేలు చేసేది జగనన్నే అని గుర్తిస్తున్నారని వెల్లడించారు. నవరత్నాల పథకాల ద్వారా లబ్ధి పొందిన పేదలు భవిష్యత్తులో కూడా అవి సజావుగా కొనసాగాలంటే మళ్లీ జగనన్నని గెలిపించుకోవాలన్నారు. టీడీపీ ఎన్ని కుట్రలతో కూడిన దుష్ప్రచారాలు చేసినా 2024లో ముఖ్యమంత్రిగా జగనన్న అవడం ఖాయమని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

బండమీదపల్లిలో టీడీపీలోకి చేరికలు

విశాలాంధ్ర-శింగనమల : శింగనమల మండలం వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి స్వగ్రామమైన బండమీద పల్లి గ్రామంలో బండారు శ్రావణి శ్రీ ఆధ్వర్యంలో 50 కుటుంబాలు టిడిపిలో చేరారు, వీరికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు, వారు మాట్లాడుతూ చంద్రబాబు వద్దెర మరియు దళితులకు ఇచ్చిన పథకాలను హామీలను నచ్చి పార్టీలోకి చేరుతున్నామని తెలిపారు. బండారు శ్రావణి శ్రీ గెలుపు మా భుజాలపై వేసుకొని గెలుపే లక్ష్యంగా పని చేస్తామన్నారు, శింగనమల మండల సీనియర్ నాయకులు, చక్రాయిపేట పంచాయితీ నాయకులు పాల్గొన్నారు.

టీడీపీ గెలుపునకు కృషి చేయండి

విశాలాంధ్ర-తాడిపత్రి : పట్టణంలోని గణేష్ నగర్‌లో సోమవారము టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి జెసి. అస్మిత్‌రెడ్డి జనసేన పట్టణ అధ్యక్షుడు కె.నరసింహచారి బిజెపి నాయకులు పర్యటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జెసి కుటుంబం అధికారంలో ఉన్నప్పుడు కొత్త కూరగాయల మార్కెట్, కొత్త మున్సిపల్ కార్యాలయము, భూగర్భ డ్రైనేజీ, విశాలమైన రోడ్లు ఏర్పాటు చేశారు. అలాగే కొత్త బ్రిడ్జి వద్ద జెసి. ప్రభాకర్‌రెడ్డి సొంత నిధులతో పార్క్ ఏర్పాటు చేశారన్నారు. యువతి, యువకులకు ఉద్యోగాలు రావాలంటే తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడుతోనే సాధ్యమన్నారు. మహిళలకు ఉచితంగా సంవత్సరానికి మూడు సిలిండర్లు, ఉచిత బస్సు సౌకర్యం తదితర సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రజలకు వివరించారు. జెసి అస్మిత్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

టీడీపీ హయాంలోనే బీసీలకు న్యాయం

విశాలాంధ్ర-రాప్తాడు : టీడీపీ హయాంలోనే బీసీలకు న్యాయం జరిగిందని.. వైసీపీలో అణచివేతకు గురిచేశారని బీసీ సెల్ నాయకులు అన్నారు. రాప్తాడు టిడిపి కార్యాలయంలో సోమవారం జయహెూ బీసీ సదస్సును మండల కన్వీనర్ పంపు కొండప్ప అధ్యక్షతన నిర్వహించారు. వారు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో బీసీలను జగన్‌రెడ్డి ఓటు బ్యాంకుగానే చూస్తున్నారని ధ్వజమెత్తారు. బీసీ కార్పొరేషన్లు ఏర్పాటు చేసి నిధులు విధులు లేకుండా ఉత్సవ విగ్రహాల్లా మార్చారని దుయ్యబట్టారు. ఎన్నికల సమయంలో మళ్లీ కపట ప్రేమ నటిస్తూ మరోసారి మోసం చేసేందుకు కుయుక్తులు పన్నుతున్నారని, బీసీలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. టీడీపీ బీసీలను వెన్నెముక గా భావిస్తుందన్నారు. రానున్న ఎన్నికల్లో బీసీలతో పాటు అన్ని వర్గాలు వైసీపీకి తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. ఏమాత్రం ఏమరపాటుగా ఉండాలన్నారు. బీసీలంతా సంఘటితంగా ఉండాలని సూచించారు. టీడీపీ పుట్టిందే బీసీల కోసమని, వారి ఆర్థిక అభివృద్ధికి ఎంతగానో కృషి చేసిందన్నారు. జగన్ రెడ్డి ఎన్ని కుతంత్రాలకు పాల్పడినా ఓటమి తప్పదని వ్యాఖ్యానించారు. కార్యక్రమంలో బీసీ సెల్ కోఆర్డినేటర్ వడ్డే నాగేంద్ర, కురుబ సాధికారత రాష్ట్ర కన్వీనర్ గంగలకుంట రమణ, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి జి. నారాయణస్వామి, సాకే నారాయణస్వామి, పంపు ఇంద్రశేఖర్, సర్పంచులు పాల్గొన్నారు.

ఆరోగ్య పరిరక్షణ హక్కు ...

జీజీహెచ్ సూపరింటెండెంట్ కే.వెంకటేశ్వరరావు

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం : మన ఆరోగ్యాన్ని కాపాడడం కోసం ప్రతి ఒక్కరూ హక్కుగా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి సూపరిండెంట్ డాక్టర్ కె.వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. సోమవారం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆస్పత్రిలో పనిచేస్తున్నటువంటి శానిటేషన్ ఇతర సిబ్బందికి హెపటైటిస్ బి వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి డిప్యూటీ ఆర్ఎంఓ హేమలత అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా సూపరింటెండెంట్ కే.వెంకటేశ్వర రావు, డిఐఓ యుగంధర్, ఆర్ఎంఓ పద్మావతి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ సంవత్సరం నా ఆరోగ్యం నా హక్కు అనే నినాదంతో కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. శానిటేషన్ సిబ్బందికి హెపటైటిస్ బి వ్యాక్సిన్‌ని 350 మందికి అందజేస్తామన్నారు. కార్యక్రమంలో డాక్టర్ సునీత, నర్సింగ్ సూపరింటెండెంట్ రజిని, ఐసిఎన్ శోభ, నీలిమ, ప్రసన్న, రేష్మ పాల్గొన్నారు.

ఏపీ ఈసెట్‌కు 26,436 దరఖాస్తులు .. మే 8న పరీక్ష

విశాలాంధ్ర-జెఎన్‌టీయూఏ: ఆంధ్ర ప్రదేశ్ ఉన్నత విద్యా మండలి, జవహర్లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం అనంతపురం సంయుక్తంగా నిర్వహిస్తున్న ఏపీ ఈసెట్ 2024 పరీక్షకు సోమవారానికి 26,436 దరఖాస్తులు అందాయని చైర్మెన్ ఆచార్య జి.వి.ఆర్. శ్రీనివాస రావు, కన్వీనర్ ఆచార్య పి.ఆర్. భానుమూర్తి తెలిపారు. ఈ పరీక్షకు ఎటువంటి అఫరాద రుసుము లేకుండా ఈ నెల 15 వరకు దరఖాస్తు చేసుకోవచ్చనని తెలిపారు. అఫరాద రుసుము 500తో ఈ నెల 22న, అఫరాధ రుసుము 2 వేలతో 29 వరకు, రూ. 5 వేలతో మే 2 వరకు ధరఖాస్తు చేసుకోవచ్చునని తెలిపారు. పరీక్ష మే 8న ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు, మధ్యాహ్నం 2,30 గంటల నుండి 5.30 వరకు నిర్వహిస్తు న్నామని తెలిపారు. అభ్యర్థులు పరీక్షా కేంద్రానికి అరగంట ముందే చేరుకోవాలని సూచించారు.

అబద్ధాలకు, మోసాలకు కేరాఫ్ టీడీపీ అభ్యర్థి..

వైసీపీ ఎన్నికల ఇంచార్జ్ కేవీ. రమణ

విశాలాంధ్ర-ఉరవకొండ : ఉరవకొండ నియోజకవర్గం టిడిపి అభ్యర్థి పయ్యావుల కేశవ్ నోరు విప్పితే అబద్ధాలు, అర్థసత్యాలే మాట్లాడతారని ఉరవకొండ నియోజకవర్గ వైసిపి ఎన్నికల ఇంచార్జ్ కె.వి రమణ అన్నారు. సోమవారం ఉరవకొండలో వైసీపీ పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ టీడీపీ అధికారంలో ఉన్న 2014-15లోను అంతకు ముందు కేశవ్ ఎమ్మెల్యేగా పనిచేసిన 20 ఏళ్ల కాలంలో అభివృద్ధికి ఎంత ఖర్చు చేసింది మాత్రం చెప్పలేదు అన్నారు. బిజెపి, తెలుగు దేశం కలిసిన డబుల్ ఇంజన్ ప్రభుత్వం ఉంటేనే అభివృద్ధి సాధ్యమని చెప్పారని 2014లో డబల్ ఇంజన్ ప్రభుత్వము ఉండి ఏమీ అభివృద్ధి చేశారని, చేసి ఉంటే ఎందుకు మీ పార్టీని ఘోరంగా ఓడించా రని ప్రశ్నించారు. అభివృద్ధి చెయ్యలేదు కాబట్టే 23 సీట్లకు పరిమితం చేశారని తెలిపారు అది డబుల్ ఇంజన్ కాదని అసలు ఇంజనే లేని రైలని, అందులో ప్రయాణించడానికి ఎవరూ సాహసిం చరని, తెలిపారు. ఈ డబుల్ ఇంజన్ 2014లో కూడా కలిసి ప్రభుత్వాన్ని నడిపింది. మరి ఎందుకు విడిపోయారో కేశవ్ చెప్పాలనీ అదే డబుల్ ఇంజన్‌లో ఉన్న, ఒక ఇంజన్ సారథి మోదీ చంద్ర బాబు పోలవరం ప్రాజెక్టును ఏటీఎంగా చేసుకున్నాడని, చెప్పలేదా? మరో ఇంజన్ సారథి చంద్రబాబు మోదీ ఉగ్రవాది, మతోన్మాది, దేశాన్ని భ్రష్టు పట్టిస్తున్నాడు, భార్యను చూడలేని వాడు దేశాన్ని పాలించగలడా? అని పరస్పరం కత్తులు దూసుకుని, దూషించుకుని, ఈనాడు ఏ ముఖం పెట్టుకొని కలుసుకున్నారనీ ప్రశ్నించారు.



విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, మంగళవారం 9, ఏప్రిల్ 2024

కాంగ్రెస్‌కు బ్రహ్మరథం పడుతున్న ప్రజలు

- కాంగ్రెస్ పార్టీలోకి కొనసాగుతున్న వలసల పరంపర

- కాంగ్రెస్ పార్టీతోనే బడుగుబలహీన వర్గాల అభివృద్ధి సాధ్యం ఉంటున్న పేదలు

విశాలాంధ్ర-గుడిబండ : గ్రామీణ ప్రాంతాలు ఆ ప్రాంత ప్రజలు అన్ని రకాలుగా అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని గ్రామీణ ప్రాంత ప్రజలు గట్టిగా విశ్వసిస్తున్నారు. అందుకే మడకశిర నియోజకవర్గంలోని ప్రజలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కె.సుధాకర్‌కు బ్రహ్మరథం పడుతున్నారు. అందుకే కాంగ్రెస్ పార్టీలోకి రోజురోజుకు టీడీపీ వైకాపా నుండి వందలాదిమంది నాయకులు కార్య కర్తలు చేరుతున్నారు. గతంలో 10 సంవత్సరాల కాలంలో మాజీ మంత్రి ప్రస్తుత సీడబ్ల్యుసీ సభ్యుడు డాక్టర్ నీలకంఠా పురం రఘువీరారెడ్డి నేతృత్వంలో నియో జకవర్గంలో జరిగిన అభివృద్ధి ఈ పదేళ్లలో టీడీపీ, వైసీపీ హయాంలో జరిగిన అభివృ ద్ధిని ప్రజలు ప్రధానంగా విద్యావంతులు మేధావులు బేరీజు వేసుకుంటున్నారు. కాంగ్రెస్ పార్టీ హాయంలో జరిగిన అభివృద్ధిని మినహాయిస్తే. ఈ పదేళ్లలో జరిగిన అభి వృద్ధి శూన్యం అంటున్నారు. ఈ నేపథ్యంలోనే ప్రస్తుతం జరిగే సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కె.సుధాకర్‌కు నియోజకవర్గంలో ఏ గ్రామానికి వెళ్లినా ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. ఇప్పటికే నియోజకవర్గంలోని మడకశిర అమరాపురం రొళ్ల, అగళి మండలాల్లో జరిగిన ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి ప్రజలు ముఖ్యం గా యువత మహిళల నుంచి మంచి స్పందన లభించగా సోమవారం గుడిబండ మండలంలో జరిగిన ఎన్నికల ప్రచార సభలకు ప్రజలకు పెద్దఎత్తున హాజరై బ్రహ్మరథం పట్టడం గమనిస్తే ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కే.సుధాకర్ విజయం ఖాయమని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయ వ్యక్తం చేస్తున్నారు. గుడిబండ మండలంలో సోమవారం జరిగిన ఎన్నికల ప్రచార సభల్లో శంకరగల్లు నుండి కరికెర వరకు ప్రతి గ్రామంలో టీడీపీ, వైసీపీ పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలోకి వందలాది మంది నాయకులు కార్యకర్తలు పెద్దఎత్తున చేరారు. శంకర గల్లు ఎస్.హెచ్.రాయుడు ఆధ్వర్యంలో 25 మంది కల్లు రోప్పాం మాజీ ఎంపీపీ గోవిందప్ప సతీమణి లక్ష్మమ్మ, గోపాల ప్పల సమక్షంలో 30 మంది మదిగుబ్బలో 20 మంది జమ్మల బండలో 30 బూదిపల్లిలో 15 మంది జవనదుకులో 15 మంది కరికెరలో 30 మంది టీడీపీ, వైసీపీ నాయకులు కార్య కర్తలు కాంగ్రెస్‌లో చేరాగా అమరాపురం మండలం కె.శివ రాం గ్రామానికి చెందిన 30 మంది మండల కాంగ్రెస్ అధ్య క్షుడు గురుమూర్తి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. కార్యక్రమంలో సిడబ్ల్యూసి. సభ్యులు డాక్టర్ నీలకంఠా పురం రఘువీరారెడ్డి. హిందూపురం పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి షాహిన్ ఎమ్మెల్యే అభ్యర్థి సుధాకర్, మండల కన్వీనర్ లు నాగరాజు గౌడప్ప గురుమూర్తి, మాజీ సింగల్ విండో అధ్యక్షుడు గోవింద రాజులు, బూదిపల్లి నాగభూషణ్, డాక్టర్ రవిశంకర్, కాంట్రాక్టర్ రంగనాథ్, రంగస్వామి, యశోదమ్మ, గుడిబండ యశోదకుమార్ పాల్గొన్నారు.

బీజేపీని తరిమికొడదాం.. దేశాన్ని కాపాడుకుందాం..

- సీపీఐ జిల్లా కార్యదర్శి వేమయ్యయాదవ్

మాట్లాడుతున్న వేమయ్యయాదవ్ ..

విశాలాంధ్ర-తలుపుల: భారతీయ జనతా పార్టీ గత పది సంవత్సరాల నుండి ప్రజలను మోసం చేస్తూనే ఉందని ఎలాంటి అభివృద్ధి చేయలేదని సీపీఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్ తెలియ జేశారు. తలుపుల పత్రిక విలేకరుల సమావేశంలో పాల్గొన్నారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ ఎన్నికల ముందు ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని హామీలు ఇచ్చి ఒదని, అయితే పదేళ్లలో ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారో నరేంద్ర మోడీ తెలపాలన్నారు. నల్లధనం డబ్బు బయటకు తెచ్చి ప్రతి పేదవాని అకౌంట్లో డబ్బులు వేస్తామన్నారు. ఇంత వరకు ఒక్క రూపాయి అకౌంట్లు వేసిన పాపన్న పోలేదని పేర్కొన్నాడు. మన రాష్ట్రానికి ప్రత్యేక హెూదా ఇస్తామని, పోలవరం ప్రాజెక్టు పూర్తి చేస్తామని ఇచ్చిన హామీలన్నీ గాలికి వదిలేసారని అన్నారు. ఇవన్నీ ప్రజలు గమనిస్తు న్నారని, ప్రజలే ఓటుతో బీజేపీ పార్టీకి బుద్ధి చెప్తారని తెలియజేశారు. ఇక రాష్ట్ర ప్రభుత్వం విషయానికి వస్తే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సామానులపై పెనుభారం పడేలా పాలన చేస్తున్నాడని, ఇసక మాఫియా కల్తీ మద్యంతో ప్రజల ప్రాణాలతో చెలగాట మాడుతున్నా డని, సామాన్యుడు ఒక ఇల్లు కట్టుకోవాలంటే, బంగారం ధరను తలపించే విధంగా ఇసుక రేటు ఉందని ఇక సామా న్యుడు ఇల్లు ఎలా కట్టుకుంటాడన్నారు. భవన కార్మికులు కార్పెంటర్లు, మేస్త్రీలు పెయింటర్స్ కుటుంబాలను పోషించు కోలేక ఇతర రాష్ట్రాలకు వలస వెళుతున్నారని పేర్కొన్నారు. కల్తీ మద్యంతాగి చిన్న వయసులోనే ఎంతోమంది చని పోతున్నారని ఈ కల్తీ మద్యంతో ఎన్నో కుటుంబాలు చిన్నా భిన్నం అయిపోతున్నాయని, ఎన్‌పికుంట సోలార్ విషయంలో సాగుదారులైన లబ్దిదారులకు టీడీపీ ప్రభుత్వంలో లక్ష రూపాయలు ఇస్తామని మోసం చేస్తే ఈ జగన్మోహన్ రెడ్డి ఎన్నికల ముందు కదిరి పర్యటనలో వచ్చి సోలార్ సాగుదారులకు రూ.2 లక్షలు ఇస్తామని హామీ ఇచ్చి మోసం చేశారని తెలియజేశారు రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు వైయస్సార్ పార్టీకి తగిన బుద్ధి చెబుతారని తెలియ జేశారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి సచివాలయం ఉద్యో గాలు మాత్రం ఇచ్చి ఇక మిగిలిన డీఎస్సీ కానీ లెక్చరర్ పోస్టులు గ్రూప్స్ ఒక్కనోటిఫికేషన్ ఇవ్వకుండా ఉన్నత చదువులు చదువుకున్న విద్యార్థులకు మోసం చేశాడన్నారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి రాజేంద్ర ప్రసాద్, మండల కార్యదర్శి ఈశ్వరయ్య, జిల్లా కౌన్సిలర్ సభ్యులు హసన్ ఎల్వి రమణ, ఏఐటీయూ సి.మధు వ్యవసాయ కార్మిక సంఘం రమణ, సహాయ కార్యదర్శిలు సిద్దయ్య, ఖాదర్ హుస్సేన్, రమేష్, అశోక్, ఖాదర్బాషా హుస్సేన్ బాషా పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభించిన వేమయ్య యాదవ్..

తలుపుల మండల పరిధిలో ఉన్న బత్రేపల్లిలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి వెంకటనారాయణ ఏర్పాటుచేసిన చలివేంద్రంను సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్ ప్రారంభోత్సవం చేశారు. సందర్భంగా మాట్లాడుతూ ఎండలు ఎక్కువ కావడంతో ప్రయాణికులకు ప్రజలకు దాహం తీర్చడం గొప్ప కార్యక్రమమని, ప్రతి మండలం లో పార్టీ ఆధ్వర్యంలో స్థానిక సిపిఐ నాయకులు చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని తెలియజేశారు.

సత్యకుమార్‌యాదవ్ పూజలు

విశాలాంధ్ర-ధర్మవరం : పట్టణంలోని తిక్కస్వామి నగర్‌లో వెలసిన పురాతన శివాలయంలో ఎన్డీఏ ఉమ్మడి అభ్యర్థి సత్య కుమార్‌యాదవ్ ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు వేద మంత్రాల నడుమ స్వాగతం పలికారు. ఆలయంలోని శివునికి, అర్చనలు అభిషేకములు నిర్వహించారు. కొత్త సంవత్సరం ఉగాది పండుగ రోజు నియోజకవర్గ ప్రజలు సుఖశాంతులతో జీవించాలని సత్యకుమార్ యాదవ్ తెలిపారు. తదుపరి నియోజకవర్గ ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు జింక చంద్ర, సాకే ఓబులేసు, భక్తవత్సలం, గుండా పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

సమ సమాజ స్థాపనకై కృషి చేద్దాం

విశాలాంధ్ర-ధర్మవరం: రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ వ్యవస్థాపకులైన డాక్టర్ ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ జన్మదిన వేడుకలు ఈనెల 9వ తేదీన జిల్లా వ్యాప్తంగా ఎంతో ఘనంగా నిర్వహిస్తామని సమ సమాజ స్థాపనకై అందరూ కృషి చేయాలని ఆర్డీటీ ఉద్యోగ నిర్వాహకులు తెలిపారు. సోమవారం వారు మాట్లాడుతూ ఉన్నవారు, లేనివారు, అందరూ కలిసి ఒకరినొకరు గౌరవించుకుంటూ, జీవించాలనే ఆశయంతో ఈ సమాజంలో అత్యంత వెనుకబడిన వర్గాలను కలిసి, చేయి చేయి కలిపి, స్పందించి, సాయం అందించాలని పిలుపునిచ్చారు. ధర్మవరం ఏరియాలో సాయి కృష్ణ రూ.50వేలు, బాయ్స్ టౌన్ స్కూల్ యాజమాన్యం రూ.25వేలు, ఉప్పునీసనపల్లి సర్పంచ్ ముత్యాలప్ప 5000, కామిరెడ్డిపల్లి సర్పంచ్ సత్యమయ్య 5000, రేగాటిపల్లి సురేష్ సర్పంచ్ 5000, ఆదినారాయణ 10000, గరిడం పల్లి కాశప్ప 15,000 విరాళంగా ఇవ్వడం పట్ల వారు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఆర్‌డిటి సంస్థ ద్వారా ఎంతో మందికి ఎన్నో రకాలుగా సహాయ సహకారాలు అందుతున్నాయని అందులో భాగంగా తాము కూడా భాగమైనందుకు ఎంతో సంతోషి స్తున్నామని తెలిపారు. ఈనెల 9వ తేదీన వీరి వీరిగా విరాళాలు ఇవ్వాలని, సెల్ నెంబర్ 9493732490కు కూడా సంప్రదించవచ్చునని తెలిపారు.

పేదలను ఆదుకోవడమే లక్ష్యం

విశాలాంధ్ర-ధర్మవరం: పేదలను ఆదుకోవడమే మా లక్ష్యమని హజరత్ టిప్పు సుల్తాన్ కిద్మత్ టీం ముఖ్య లక్ష్యమ అని నిర్వహకులు తెలిపారు. ఈ సందర్భంగా పీఆర్టి వీధిలోని మసీదులో ముస్లిం మైనారిటీ120 నిరుపేద కుటుంబాలకు రంజాన్ సందర్భంగా నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. అనంతరం నిర్వాహకులు మాట్లాడుతూ మూడేళ్లుగా ముస్లిం మైనారిటీ సోదరులకు కులమతాలకు అతీతంగా, రాజకీయాలకు అతీతంగా ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టడం మాకెంతో సంతోషంగా ఉందని తెలిపారు. అదేవిధంగా కరోనా టైములో ఆక్సిజన్ సిలిండర్లను పంపిణీ చేసి ఎన్నో ప్రాణాలను కాపాడడం జరిగిందన్నారు. ముమ్మందు మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామన్నారు

బుద్ధ ఫౌండేషన్‌పై చర్య తీసుకోండి

విశాలాంధ్ర-ధర్మవరం: బుద్ధ హెల్త్ ఫౌండేషన్‌లో యోగ టీచర్లను ఉద్యోగం పేరుతో దాదాపు 15 నెలలుగా పని చేయించుకుని జీతాలు ఇవ్వకుండా మోసం చేసిన ఆ సంస్థ చైర్మన్‌పై జిల్లా ఎస్పీ ఎస్పీ మాధవ రెడ్డికి సోమవారం ఏఐవైఎఫ్ నాయకులు, బాధితులు ఫిర్యాదు చేశారు. ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కుల్లాయప్ప అధ్యక్షుడు సకల రాజా మాట్లాడుతూ నిరుద్యోగులతో ఒక్కొక్కరితో మూడు నుండి ఐదు లక్షల రూపాయల వరకు వసూలు చేసి, వారితో 15 నెలలు యోగ అనే పేరుతో ఉద్యోగం చేయించుకుని 1400 మందిని మోసం చేసిన సయ్యద్ వలి అనే వ్యక్తిని అరెస్టు చేసి బాధితులకు న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో యోగా టీచర్లు సతీష్, శివకుమారి, లలిత, హరినాయక్ పాల్గొన్నారు.

ప్రజల దాహార్తిని తీరుస్తాం..

మున్సిపల్ కమిషనర్ రామ్ కుమార్

విశాలాంధ్ర-ధర్మవరం: ప్రజల దాహార్తిని తీర్చడమే మున్సిపల్ కార్యాలయం లక్ష్యము అని కమిషనర్ రామ్ కుమార్ తెలిపారు. సోమవారం పట్టణంలోని కళాజ్యోతి, ఎన్టీఆర్ సర్కిల్ వద్ద వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని ఎన్టీఆర్ సర్కిల్ వద్ద కళా జ్యోతి సర్కిల్ వద్ద చలివేంద్రాలను మున్సిపల్ కమిషనర్ రాముకుమార్ రిబ్బన్ కట్‌చేసి ప్రారంభించారు. రామ్ కుమార్ మాట్లాడుతూ ప్రస్తుతం ఎండ తీవ్రత అధికంగా ఉందని, పట్టణానికి అనేక పనుల మీద గ్రామీణ ప్రాంతాల నుండి కూడా ఈ ముఖ్యమైన కూడలిలో రావడం జరుగుతుందని అటువంటి వారికి ఈ చలివేంద్రాలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. అదేవిధంగా స్వచ్ఛంద సేవా సంస్థలు, ఆసక్తి గల వ్యక్తులు అవసరమైన చోట మరిన్ని చలివేంద్రాలు ఏర్పాటు చేసి మానవతా విలువలు పెంపొందించాలని తెలిపారు. కార్యక్రమంలో ఇంజనీరింగ్ ఈఈ సత్యనారాయణ, డీఈఈ వీరేష్ కుమార్, వన్నూరప్ప,ఏఈ.హరీష్ పాల్గొన్నారు.

వాహనాల తనిఖీలో నగదు స్వాధీనం

విశాలాంధ్ర-ధర్మవరం: సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పోలీసులు సోమవారం వాహనాల తనిఖీలు చేశారు. ఎర్రగుంట వై.జంక్షన్ వద్ద అనంతపురం జిల్లా పుట్లూరు మండలం కొండాపురానికి చెందిన పరిమి అశోక్‌నాయుడు వద్ద ఎటువంటి బిల్సు లేకుండా నగదు రూ.1,78,020 తరలిస్తుండగా నగదు సీజ్ చేశామని వన్‌టౌన్ సిఐ సుబ్రహ్మణ్యం తెలిపారు. అనంతరం కేసును కూడా నమోదు చేశామన్నారు. ఎవరికైనా ఓటర్లకు డబ్బులు, మద్యం, వస్తువులు పంపిణీ చేస్తే చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ఓటు హక్కు వినియోగానికి చర్యలు

విశాలాంధ్ర-ధర్మవరం : పట్టణ,రూరల్ ప్రాంతాలలో గల ఓటు వేయలేని 85 సంవత్సరాలు పైబడిన వారికి, వికలాంగులకు ఓటు హక్కు వినియోగించే విధంగా తగిన చర్యలు తీసుకుంటామని రిటర్నింగ్ ఆఫీసర్ ఆర్డీఓ వెంకట శివరామిరెడ్డి తెలిపారు. మున్సిపల్ కార్యాలయంలో పట్టణ, గ్రామీణ పరిధిలో గల సెక్టార్ ఆఫీసర్లకు సూపర్వైజర్లకు బీఎల్‌ఓలకు అత్యవసర సమావేశాన్ని నిర్వహించారు. వెంకట శివరామిరెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు పట్టణ గ్రామీణ ప్రాంతాలలోని పోలింగ్ స్టేషన్లో వద్దకు అనుకూలంగా ఉన్న వికలాంగులు 85 ఏళ్లు పైబడిన వారిని గుర్తించి 12 డి ఫార్మ్‌లో నమోదు చేయాలన్నారు

మరిన్ని వార్తలు E-PAPERలో

ఉమ్రా యాత్రను రాజకీయం చేయొద్దు

ఎమ్మెల్యే అభ్యర్థి బి.ఎస్ మక్బూల్

విశాలాంధ్ర-కదిరి: పవిత్ర ఉమ్రా యాత్రను రాజకీయం చేయొద్దని వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బి.ఎస్ మక్బూల్ హితవు పలికారు. సోమవారం కదిరి మున్సిపల్ పరిధిలోని 22 వార్డులో కౌన్సిలర్ ఇస్మాయిల్ ఆధ్వర్యంలో నిర్వహించిన గడపగడపకు ఎన్నికల ప్రచారంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ రంజాన్ మాసంలో దైవదర్శనానికి వెళ్లిన నా ఉమ్రా యాత్రను రాజకీయాలకు ముడి పెట్టి వార్తలు రాసిన వారి విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు. ఇఫ్తార్ విందుకు హాజరైన మైనారిటీల పక్షపాతి సీఎం జగనన్న గురించి మాట్లాడేవారు ఇఫ్తార్‌కి, ఇఫ్తార్ విందుకి మధ్య తేడా తెలుసుకొని మాట్లాడాలని హితవు పలికారు. ఎవరెన్ని మాట్లాడిన ముస్లింలతో పాటు నియోజకవర్గ అభివృద్ధి వైసీపీతోనే సాధ్యమన్నారు. వాలంటీర్ల వ్యవస్థను పనిచేయకుండా చేసిన చంద్రబాబుకు బుద్ధి చెప్పడానికి ప్రతి అవ్వాతాత సిద్ధంగా ఉన్నారని తెలిపారు. కార్యక్రమంలో మాజీ మంత్రి షాకీర్, మాజీ ఎమ్మెల్యే అత్తార్ చాంద్ బాషా, రాష్ట్ర సీఈసీ సభ్యులు పూల శ్రీనివాసరెడ్డి, పట్టణ అధ్యక్షులు జిలాన్ భాష పాల్గొన్నారు.

మైనార్టీలను మోసం చేస్తున్న వైసీపీ

విశాలాంధ్ర-పెనుకొండ : ఎన్నికల సమయంలోనే వైసీపీకి ముస్లింలు గుర్తుకొస్తారా అని పెనుకొండ మైనార్టీ నాయకులు అన్నారు. సోమవారం మాట్లాడుతూ స్థానిక వైసీపీ నాయకులకు నాలుగు సంవత్సరాలు ముస్లింలు గుర్తుకు రాలేదా నేడు ఓట్ల కోసం దొంగచాటుగా రంజాన్ తోఫా పంపిణీ చేస్తున్నారని విమర్శించారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో ప్రతి ఏడాది మైనార్టీలకు రంజాన్ తోఫా అందించే వారని గుర్తు చేశారు. నేడు ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో ఓట్ల కోసం ఇప్పుడు మైనార్టీలు వైసీపీ నాయకులకు గుర్తు కొచ్చారా అని అన్నారు. నియోజకవర్గంలో బహిరంగంగా ప్రతి ఏడాది దాదాపు 2 వేల మంది మైనార్టీలకు రంజాన్ తోఫా ఇచ్చిన ఘనత టీడీపీ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మకి దక్కుతుందన్నారు. కార్యక్రమంలో దాదు, జఫ్రుల ఖాన్, ఖదీర్, ఖాజా, రబ్బానీ, అస్లం, సనావుల్లా, షౌకత్, బర్కత్,నజీర్, ఫైయాజ్, షన్ను పాల్గొన్నారు

టీడీపీలో పెరిగిన చేరికలు..

విశాలాంధ్ర-పెనుకొండ : వైసీపీ అరాచక పాలనకు విసిగిపోయి సోమవారం 60 కుటుంబాలు వైసిపి పార్టీనివీడి టీడీపీలో చేరారు. రొద్దం మండలం శేషాపురం గ్రామానికి చెందిన 22 వైసీపీ కుటుంబాలు అరుణ్ రెడ్డి ఆధ్వర్యంలో, గోరంట్ల మండలం కమ్మవారి పల్లి పంచాయతీ నుండి తెలుగు దేశం పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ సుధాకర్ రెడ్డి నీలకంఠ రెడ్డి ఆధ్వర్యంలో 12 వైసీపీ కుటుంబాలు, గోరంట్ల మండలం వడిగేపల్లి పంచాయతీ నుండి సర్పంచ్ నరసింహమూర్తి ఆధ్వర్యంలో వడిగేపల్లి పంచాయతీ నుండి 7 వైసీపీ కుటుంబాలు, సోమందేపల్లి మండలం కేతగాని చెరువు గ్రామం నుండి టీడీపీ యువ నాయకులు లోకేష్ ఆధ్వర్యంలో 11 వైపీపీ కుటుంబాలు, సోమందేపల్లి మండలం కావేటి నాగే పల్లి నుండి కన్వీనర్ సిద్ధ లింగప్ప చేరారు.

ధర్మవరంలోనే వైసీపీకి బుద్ధి చెబుదాం

- సత్యకుమార్‌కు సందులు తెలియకపోవచ్చు, సమస్యలు తెలుసు

- టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి పరిటాల శ్రీరామ్

విశాలాంధ్ర బ్యూరో, శ్రీ సత్యసాయి : సత్యకుమార్ ధర్మవరం నియోజకవర్గంలో సందులు తెలియదని.. ఎమ్మెల్యే కేతిరెడ్డి ఎద్దేవా చేస్తున్నారని ఆయనకు అదే ధర్మవరం సందుల్లోనే సమాధానం చెబుదామని టీడీపీ నియోజకవర్గ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. ముదిగుబ్బ మండల నాయకులతో ఆత్మీయ పరిచయ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ అభ్యర్థి సత్యకుమార్‌తో పాటు మాజీ ఎమ్మెల్యే పార్థసారథి ఇతర ముఖ్య టీడీపీ, బీజేపీ, నాయకులు హాజరయ్యారు. శ్రీరామ్ మాట్లాడుతూ సత్యకుమార్ స్థాయికి ఆయన ఎక్కడో ఢిల్లీలో ఉండాల్సిందని. కానీ ఆయన మన కోసం ధర్మవరం వచ్చారని అన్నారు. అలాంటి వ్యక్తిని గెలిపిస్తే ధర్మవరం పేరు ఢిల్లీలో వినిపిస్తుందని అన్నారు. ఎమ్మెల్యే కేతిరెడ్డికి సత్యకుమార్ పేరు ప్రకటించినప్పటి నుంచి నిద్ర పట్టడం లేదని.అందుకే ఆయన గురించి ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సత్య కుమార్‌కు ధర్మవరం నియోజకవర్గంలో సందుల గురించి తెలియక పోవచ్చు కానీ. ప్రజా సమస్యలు తెలుసునని, ఆయనకు సమ స్యలను ఎలా పరిష్కరించాలో కూడా తెలుసన్నారు. కబ్జాలు చేసేందుకు నీలాగా సందుల వెంబడి తిరగరని, ఆయన ప్రజల సమస్యలు ఎక్కడ ఉంటే అక్కడికి వెళ్తారని అన్నారు. బీజేపీతో పొత్తు అంటే కొందరు అభద్రతా భావానికి గురవుతున్నారని. అలాంటి అపనమ్మకాలు పెట్టు కోవద్దని అన్నారు. గతంలో కదిరి ఎమ్మెల్యేగా పనిచేసిన పార్థసారథి ముస్లిం మైనార్టీలకు ఎంత అండగా నిలిచారో మనకు తెలుసునన్నారు.

ఒంటిపూట బడుల పనివేళలు మార్చాలి

విశాలాంధ్ర-ఎన్‌పి కుంట : వేసవి ఎండలు పెరిగి జిల్లాలో అత్యధికంగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నందున ఒంటిపూట బడుల నిర్వహణ వేళలను మార్చే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సోమవారం ఎస్ టి యు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు హరి ప్రసాద్ రెడ్డి, చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ రాష్ట్రవ్యాప్తంగా సాధారణ కంటే రెండు మూడు డిగ్రీల అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నదని, వడగాలులు వీచే అవకాశ ముందని ఉందన్నారు. వడగాలులు వీచే అవకాశం ఉన్నట్లు హెచ్చరికల నేపథ్యంలో విద్యార్థులు వడదెబ్బ బారినపడే ప్రమాదం ఉందని వారు తెలిపారు. ఎండ తీవ్రత దృష్ట్యా పాఠశాలలను ఉదయం 7:30 గంటల నుండి 11 గంటల వరకు నిర్వహించేలా పని వేళలను మార్చాలని డిమాండ్ చేశారు. వార్షిక పరీక్షల పని వేళలను ఉదయం 8 గంటల నుండి 11 గంటల వరకు నిర్వహించేలా ఉత్తర్వులు ఇవ్వాలని ఎస్ టి యు సంఘం నాయకులు డిమాండ్ చేశారు.

వైసీపీ నుంచి టీడీపీలోకి వలసలు

టీడీపీలోకి చేరిన కార్యకర్తలతో పల్లె రఘునాథరెడ్డి

విశాలాంధ్ర-కొత్తచెరువు : కొత్తచెరువులోని బీసీ కాలనీకి చెందిన 30 కుటుంబాలు వైసీపీ పార్టీని వీడి టీడీపీలోకి చేరారు. బీసీ కాలనీలో త్రాగు నీళ్లు, కొత్త ఇల్లు, వీధిదీపాలు కాలనీలో రోడ్లు ఇతర కనీస సౌకర్యాలు వైసీపీ ప్రభుత్వం కల్పించలేదని పలు కుటుంబాలు మాజీ మంత్రి పల్లె రఘునాథ్‌రెడ్డి సమక్షంలో టీడీపీ కండువా కప్పుకుని పార్టీలోకి చేరారు. మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ, టీడీపీ అధికారంలోకి రావడం ఖాయం అన్నారు. సూపర్ సిక్స్ పథకం పేదలకు ఎంతో ఉపయోకరం అన్నారు. టీడీపీ హయాంలో కొత్త చెరువులో పేదలకు ఇళ్ల స్థలాలు మంజూరు చేస్తే కనీసం వారికి కొత్త ఇల్లు, కాలనీ అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లు ఉంది అన్నారు. ఈ ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి చేసిన అవినీతితో ప్రజలు బాగా విసిగిపోయి తీవ్రంగా నష్టపోయారని పేర్కొన్నారు. కార్యక్రమంలో టౌన్ కన్వీనర్ వలిపి శ్రీనివాసులు టీడీపీ నాయకులు డిపో భాస్కర్, నాగేంద్ర, రమేష్, కిరణ్, వెంకటేష్, రామ్మోహన్, పెద్దన్న, ఎస్.వంశీ కిషోర్ పాల్గొన్నారు.

ప్రైవేట్ ఉపాధ్యాయులు, లెక్చరర్లకు అండగా ఉంటా : బీఎస్ మక్బూల్

విశాలాంధ్ర-కదిరి : పేద, ధనిక వంటి తారతమ్యాలు లేకుండా వారి జీవితకాలంలో ఎంతో మంది విద్యార్థులను ఉన్నత స్థానాలకు చేర్చే గురువు లకు సమాజంలో ప్రత్యేకమైన స్థానం కలదని వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బి.ఎస్ మక్బూల్ పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని బటర్ ఫ్లై పాఠశాలలో ఏర్పాటు చేసిన ప్రైవేట్ టీచర్స్ అండ్ లెక్చరర్స్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికలలో వైసీపీ పార్టీని గెలిపించి సీఎం జగనన్నను రెండవసారి ముఖ్యమంత్రిని చేయడానికి మీ వంతు కృషి చేయాలని కోరారు. నేటి నుంచి ప్రైవేట్ టీచర్స్ అండ్ లెక్చరర్స్ అసోసియేషన్ సభ్యులకు ఏ అవసరం ఉన్నా ఏ సమయంలోనైనా మీకు అండగా ఉంటానని వారికి భరోసా ఇచ్చారు.మీరు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అత్తార్ చాంద్ బాషా, రాష్ట్ర సీఈసీ సభ్యులు పూల శ్రీనివాస్ రెడ్డి, పట్టణంలోని వివిధ ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయ ఉపాధ్యాయినీలు, అధ్యాపకులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర వార్తకు స్పందన ...

విశాలాంధ్ర-పెనుకొండ : పెనుకొండ నగర పంచాయతీ పరిధిలోని సర్వే నం 668 ప్రభుత్వ భూమిలో ప్రచురితమైన యథేచ్ఛగా నిర్మాణాలు అనే కథనానికి సోమవారం రెవెన్యూ అధికారులు స్పందించారు. తహసీల్దార్ ఉదయ శంకర్ రాజు, నగర పంచాయతీ కమిషనర్ వంశీకృష్ణ భార్గవ్, ప్రభుత్వ స్థలాన్ని క్షుణ్ణంగా పరిశీలించి అక్కడ అక్రమంగా పునాదులు నిర్మిస్తున్న వారితో మాట్లాడి ప్రభుత్వ అనుమతి లేకుంటే నిర్మాణాలు చేపట్టరాదని హెచ్చరికలు జారీ చేశారు. అనంతరం తాహసీల్దార్ మాట్లాడుతూ డీఎస్పీతో చర్చిం చి పునాదులు తీసివేయడానికి చర్యలు తీసుకుంటామని ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాలు సహించమని తెలిపారు. కొందరు లబ్ధిదారులు ప్రభుత్వ భూమిలో నిర్మాణం చేసుకోవడానికి హైకోర్టు నుంచి పేదలందరికీ ఇల్లు అనే నినాదంతో కోర్టుకు వెళ్లామని ఇల్లు లేని వారు ఇల్లు నిర్మించుకుంటే తప్పేమిటని తహసీల్దార్‌తో వాదనకు దిగారు.. ప్రభుత్వం పట్టాలు మంజూరు చేసే వరకు ఎవరూ ప్రవేశించ రాదని తహసీల్దార్ చెప్పారు. అధికారులపై కోర్టుకు వెళ్తామని తెలపగా అధికారులు మీరు కోర్టులోకి వెళ్ళండి మేము స్థలంలో పనిచేస్తామని తెలిపారు.

టీడీపీ పార్టీలోకి భారీ చేరికలు...

విశాలాంధ్ర-అమడగూరు: మండల కేంద్రంలోని శ్రీ చౌడేశ్వరి దేవి కళ్యాణ మండపంలో శుక్రవారం టిడిపి మండల నాయకులు ఏర్పాటుచేసిన సమావేశంలో టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లె సింధూర కిషోర్ రెడ్డిల ఆధ్వర్యంలో 100 కుటుంబాలు వైసీపీని వీడి టీడీపీలోకి చేరాయి. ఎమ్మెల్యే అభ్యర్థి పల్లె మాట్లాడుతూ వైసీపీ హయాంలో అరాచకాలు, గుండాయిజం తప్ప అభివృద్ధి శూన్యం అన్నారు. రాబోవు ఎన్నికలలో ప్రజలంతా ఏకమై వైసీపీని తరిమి కొట్టడానికి సిద్ధంగా ఉన్నారని. రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడం, సంపదను సృష్టించడం, నిరుపేదలకు పంచడం చంద్రబాబుకే సాధ్యమన్నారు. అనంతరం సికిరేవులపల్లి, గంగిరెడ్డిపల్లి, సీతిరెడ్డిపల్లి గ్రామాలలో ఇంటింటికి తిరిగి ప్రజలకు తెలుగుదేశం ప్రభుత్వం అమలు చేస్తున్న సూపర్‌సిక్స్ పథకాల గురించి క్షుణ్ణంగా వివరించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ గోపాల్‌రెడ్డి, సీనియర్ నాయకులు శ్యాంబాబు నాయుడు, నాగేంద్ర కుమార్, శ్రీనివాసరెడ్డి, సానే వారిపల్లి రాజారెడ్డి, వడ్డెర మండల అధ్యక్షుడు కిష్టప్ప పాల్గొన్నారు.

వైద్య సేవలు సక్రమంగా అందించండి

డిప్యూటీ డి ఎం హెచ్ఓ సెల్వియా సాల్మన్

విశాలాంధ్ర-ధర్మవరం: ప్రజలకు వైద్య సేవలు సక్రమంగా అందించేలా చర్యలు చేపట్టాలని డిప్యూటీ డిఎంహెచ్వో సెల్వియా సల్మాన్ తెలిపారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని దర్శనమల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని రేగాటిపల్లి గ్రామంలో జరుగుతున్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని వారు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ కార్యక్రమం ఎలా జరుగుతోంది, ప్రజలకు అందాల్సిన వైద్య సేవలపై వారు నేరుగా ప్రజల్ని అడిగి తెలుసుకున్నారు. తదుపరి వైద్య సిబ్బందికి తగు సూచనలు కూడా ఇవ్వడం జరిగింది. ప్రస్తుతం ఎండాకాలం ఉన్నందున వడదెబ్బకు గురికాకుండా ప్రజలందరూ తగిన జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. అదేవిధంగా వైద్యులు కూడా గ్రామీణ ప్రాంతాలలో వడదెబ్బ శోకకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన సదస్సులు నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ పుష్పలత, లెప్రసీ అధికారి తిప్పయ్య, చిన్నపిల్లల వైద్య నిపుణులు వెంకటేశ్వర్లు, ఈఎన్టి స్పెషలిస్ట్ నివేదిత, ఆప్తలమిక్ ఆఫీసర్ ఉరుకుందప్ప, సూపర్వైజర్లు రాజశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

బీకే పార్థసారధి, సవితమ్మకు తోడుగా ఉంటాం....

-గోరంట్ల మండలంలోని బంజారాలు

విశాలాంధ్ర-గోరంట్ల: మండలంలోని తెలుగుదేశం పార్టీ బంజారా బిడ్డలు 'జాగో బంజారా' అనే నినాదంతో గోరంట్ల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేశారు, గోరంట్ల మండలంలోని 24 తాండాలు 15,000 మంది జనాభా వున్నా కలిగి ఉంది.. అలాంటి తాండాలు అభివృద్ధి చెందాయని, అంటే అది తెలుగుదేశం పార్టీ నే నని,కావునా ప్రతి తాండాలోని తెలుగుదేశం కార్యకర్తలు తాండా లోని (సీసీ రోడ్లు,త్రాగునీటి బోర్లు,విధి దీపాలు, ఇళ్లు,కార్పొరేషన్ లోన్లు,గిరిజన పత్రిక,పెంచన్లు,మరియు బోర్లు,బోర్లకు విద్యుత్ లైన్లు అన్ని కూడా తెలుగుదేశం పార్టీ అధికారంలో జరిగిన అభివృద్ధి అన్నారు, ప్రతి ఒక్కరూ గ్రామంలో అభివృద్ధి ని చూపిస్తూ ఎంపీ అభ్యర్థి పార్థసారధి ని,ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మని ఓటు వేసి అత్యదిక మెజార్టీతో గేలిపించాలని నిర్ణయించినట్లు తెలిపారు, కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రవి నాయక్, టీఎన్ఎస్ ఎఫ్ మాజీ జిల్లా అధ్యక్షుడు షణ్ముఖ నాయక్,మాజీ ఎంపీటీసీ చంద్ర,లక్ష్మీరామ్, డీలర్ రంగ్ల నాయక్,పంచాయతీ అధ్యక్షుడు సీన నాయక్,బూత్ కన్వీనర్ తరుణ్, రామస్వామి, కళ్యాణ్,మరియు సీనియర్ నాయకులు జయ,పికాల, జయరాం, గంగాధర్, విజయ్,పాండు రంగా, ప్రసాద్, సీనా, భీమా, ఆకుల, జయరాం, తెలుగుదేశం కార్యకర్తలు, తెలుగుదేశం కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandra.com
కర్నూలు, మంగళవారం 08, ఏప్రిల్ 2024

నిష్పక్షపాత ఎన్నికలే లక్ష్యంగా పని చేద్దాం : జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్

విశాలాంధ్ర–అనంతపురం వైద్యం: ఎన్నికల కమీషన్ నియమ నిబంధనలు, ప్రొసీజర్ ను తు.చ తప్పకుండా పాటిస్తూ విధులు నిర్వర్తిద్దాం. ప్రజలు స్వేచ్ఛగా, నిర్భయంగా ఓటు హక్కు వినియోగించు కునేలా పటిష్ట చర్యలు తీసుకోండి. ఎం.సి.సి ఉల్లంఘనలపై సకాలంలో చర్యలు చేపట్టాలి... అదే సమయంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ప్రతీ ఒక్కరూ పాటించేలా చర్యలు ఉండాలన్నారు. ఎన్నికల ప్రక్రియలో భాగంగా పోలీసు అధికారులు చేపట్టాల్సిన విధులు, విధి విధానాలపై జిల్లా ఎస్పీ దిశానిర్ధేశం చేశారు. జిల్లాలోని ఎస్సై, ఆపై స్థాయి పోలీసు అధికారులతో సోమవారం స్థానిక పోలీసు కాన్ఫరెన్స్ హాలులో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ నియోజకవర్గం వారీగా ఎన్నికల ప్రశాంత నిర్వహణకు ఆయా పోలీసు అధికారులు సిద్ధం చేసిన బందోబస్తు ప్రణాళికలపై సమీక్షించారు. ఎన్నికల ప్రక్రియలో భాగంగా కోడ్ అమల్లోకి వచ్చింది మొదలు ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకున్నారు... ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు ఏవిధమైన బందోబస్తు ప్రణాళికలు చేపట్టారో సమీక్షించారు. పోలింగ్ రోజున ఏదైనా అవాంఛనీయ ఘటన తలెత్తితే నిర్దేశిత క్విక్ రెస్పాన్స్ టైంలోగా సద్దుమణిచేందుకు లేదా మొగ్గ దశలోనే పరిష్కరించేలా బందోబస్తు స్కీం ఉండాలని సూచనలు చేశారు . జిల్లాలోని అత్యంత సమస్యాత్మక/ ఫ్యాక్షన్ ప్రభావిత గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించాలని,బౌండోవర్లు చేసే సమయంలో నిష్పక్షపాతంగా ముందుకెళ్లాలి అని ఆదేశించారు. రౌడీషీటర్లు, ట్రబుల్ మాంగర్స్ కదలికలపై నిఘా ఉంచి తదనుగుణంగా చర్యలు తీసుకోవాలన్నారు . కర్నాటక సరిహద్దుల్లో నిర్వహిస్తున్న చెక్ పోస్టుల సిబ్బందిచే కర్నాటకకు వెళ్లొచ్చే వాహనాలను లోతుగా చెక్ చేయాలన్నారు. కర్నాటక లిక్కర్, డబ్బు, చీరలు, తదితరాలు అక్రమంగా తరలించకుండా నిరంతర తనిఖీలు చేయాలి... సీజర్స్ పెంచాలి... ఓటర్లను ప్రలోభపెట్టే అక్రమాలకు తావులేకుండా పటిష్ట చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు . చెక్ పోస్టు గుండా వెళ్లొచ్చే రహదారులకు ప్రత్యామ్నాయంగా ఉన్న అడ్డదారులు, కాలినడక మార్గాలపై రూట్ వాచ్ పెట్టి అక్రమ రవాణాలకు అడ్డుకట్ట వేయాలి అని ఆదేశించారు. ఈసమావేశంలో సెబ్ అదనపు ఎస్పీ జి.రామకృష్ణ, డీఎస్పీలు ఆంథోనప్ప, వీరరాఘవరెడ్డి, బి.శ్రీనివాసులు, శివభాస్కర్ రెడ్డి, సి.ఎం గంగయ్య, బి.వి శివారెడ్డి, మునిరాజ (ఏ.ఆర్), ట్రైనీ డీఎస్పీ హేమంత్ కుమార్ మరియు జిల్లాలోని సి.ఐ లు, ఎస్సైలు, తదితరులు పాల్గొన్నారు.

జెడ్పీటీసీ గుట్టూరు శ్రీరాములు ఆకస్మిక మృతి బాధాకరం

విశాలాంధ్ర–గోరంట్ల: పెనుగొండ మండల జడ్పిటిసి గుంటూరు శ్రీరాములు గుండెపోటుతో ఆకస్మికంగా మరణించడం బాధాకరమని గోరంట్ల మండల జడ్పిటిసి పాలే జయరాం నాయక్ విచారణ వ్యక్తం చేశారు, విషయం తెలుసుకున్న గోరంట్ల మండల జడ్పిటిసి పాలే జయరాం నాయక్ వెళ్లి శ్రీరాములు మృత దేహానికి నివాళులర్పించారు, పాలే జయరాం నాయక్ మాట్లాడుతూ జడ్పిటిసి శ్రీరాములు ఆకస్మిక మరణం చాలా బాధాకరం ఆయన కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలియజేస్తు న్నానన్నారు, నేను శ్రీరాములు కాంగ్రెస్ పార్టీ హయంలో నుంచి మంచి మిత్రులమని జడ్పిటిసి అయిన తర్వాత జడ్పీ హాలులో పెనుగొండ మండల సమస్యలపై అనేకసార్లు చర్చించారని నా సహచర మిత్రుడు మృతి తనకు చాలా బాధగా ఉందని శ్రీరాములు ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని కోరుకుంటు న్నానని గోరంట్ల మండల జడ్పిటిసి పాలె జయరాం నాయక్ తెలిపారు.

కర్ణాటక మద్యం స్వాధీనం.. ఒకరిపై కేసు నమోదు

విశాలాంధ్ర–గోరంట్ల: కర్ణాటక మద్యం తరలిస్తున్న వ్యక్తిని అరెస్టు చేసి అతని వద్ద నుండి మద్యం ప్యాకెట్లను స్వాధీనం చేసుకొని ద్విచక్ర వాహనాన్ని సీజ్ చేసినట్లు సిఐ సుబ్బరాయుడు తెలిపారు. గోరంట్ల మండలంలోని ముద్దల కుంట్ల పల్లి గ్రామానికి చెందిన వెంకటేష్ మన వ్యక్తి తన టీవీఎస్ సూపర్ ఎక్సెల్ ద్విచక్ర వాహనంలో కర్ణాటక ప్రాంతం నుండి 180 (90ఎంఎల్) టెట్రా ప్యాకెట్లు రెండు కేసులలో తరలిస్తుండగా మండల సరిహద్దులోని చెట్లమొరంపల్లి గ్రామ సరిహద్దులో మద్యం ప్యాకెట్లను స్వాధీనం చేసుకొని ద్విచక్ర వాహనాన్ని సీజ్ చేసి అతనిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

పోలీసులు వాహనాలు తనిఖీ

విశాలాంధ్ర–పెనుకొండ : పెనుకొండలోని ఎన్టీఆర్ సర్కిల్ నందు సోమవారం పెనుకొండ ఎస్సై రాజేష్ ఆధ్వర్యంలో పోలీసులు విస్తృతంగా వాహనాలను తనిఖీ చేపట్టారు ఎన్నికల నైపథ్యంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందు జాగ్రత్త చర్యలలో భాగంగా ఎటువంటి మారణాయుధాలుగాని ,మద్యం కానీ ,డబ్బు కానీ, సరఫరా కాకుండా తగిన బందోబస్తులో భాగంగా వాహనాలు తనిఖీ చేస్తున్నమని ఎస్సై రాజేష్ తెలిపారు.

జిల్లా ప్రజలకు ఉగాది పర్వదినం శుభాకాంక్షలు

విశాలాంధ్ర–అనంతపురం వైద్యం: అనంతపురం జిల్లా ప్రజలకు ఎస్పీ అమిత్ బర్దర్ ఉగాది పర్వదినం శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ నూతన క్రోధి నామ తెలుగు సంవత్సరాదిలో జిల్లా ప్రజలకు అన్నీ శుభాలు జరగాలని... ప్రతీ ఒక్కరూ ఆయురారోగ్యాలు, సిరిసంపదలతో ప్రశాంత జీవనం గడపాలని ఆకాంక్షించారు. తీపి, పులుపు, కారం, ఉప్పు, వగరు, చేదుల సమ్మేళనమే ఉగాది పచ్చడి అని, సంవత్సరం పొడుగునా ఎదురయ్యే మంచి చెడులను, కష్ట సుఖాలను సంయమనంతో స్వీకరించాలన్న సందేశాన్ని స్వీకరిస్తూ ఇంటిల్లిపాది ఉగాది పండుగను సంప్రదాయబద్ధంగా, సుఖ సంతోషాలతో జరుపుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

అవార్డులు అందుకున్న క్లబ్ సభ్యులు

విశాలాంధ్ర–ఉరవకొండ : పట్టణంలోని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించినందుకు గాను 2022 - 23 సంవత్సరానికి సంబంధించి లయన్స్ క్లబ్‌కు నాలుగు, వ్యక్తిగతంగా చేసిన సేవలకు గుర్తింపుగా తొమ్మిది మంది లయన్ మెంబర్లకు లయన్స్ జిల్లా గవర్నర్ జె. ఆర్.చంద్ర ప్రకాష్ రావు అవార్డులు అందజేసినట్లు లయన్ క్లబ్ అధ్యక్షులు జయకృష్ణ సోమవారం విలేకరులకు తెలిపారు. ఉరవకొండ క్లబ్ కు ఎక్సలెంట్ క్లబ్ అవార్డ్, పర్మనెంట్ ప్రాజెక్ట్ (శాశ్వత కంటి పరీక్ష కేంద్రము) నిర్వహించడం, కొత్త క్లబ్బులు స్థాపన (విడపన కల్ క్లబ్), గవర్నర్ అధికారిక పర్యటన నాలుగు అవార్డులు అందజేశారని తెలిపారు. అలాగే వ్యక్తిగత విభాగంలో ఎక్సలెంట్ క్లబ్ ప్రెసిడెంట్ గా ఎన్. మల్లికార్జున, ఎక్సలెంట్ జిల్లా చైర్మన్ గా టి.గణేశ్ బాబు,మెమొరబుల్ రీజియన్ చైర్మన్ గా కె. బాలచందర్, బెస్ట్ రికగ్నైజ్డ్ జిల్లా చైర్మన్‌గా చిట్టా శ్రీధర్, బెస్ట్ కేబినెట్ అడ్వైజర్‌గా వై.ప్రభాకర్ నాయుడు, బెస్ట్ రీజియన్ సెక్రెటరీగా ఎంసీ జయకృష్ణ, గవర్నర్ అప్రెసియేషన్ జిల్లా చైర్మన్‌గా సీ.నాగేశ్వరరావు, గవర్నర్ అప్రెసియేషన్ జిల్లా చైర్మన్ గా మిడతల విశ్వనాథ,గవర్నర్ అప్రెసియేషన్ జిల్లా చైర్మన్‌గా జి.కె.శ్రీధర్,న్యూ వాయిస్ విభాగంలో ఎం.సురేంద్ర అవార్డులు అందుకున్నట్లు తెలిపారు. ప్రొద్దుటూరు పట్టణంలో ఆదివారం జరిగినట ప్రత్యేక కార్యక్రమంలో ఈ అవార్డులో అందుకున్నట్లు జయకృష్ణ వివరించారు.

మోసం చేసిన వారిపై చర్యలు తీసుకోండి

విశాలాంధ్ర–పుట్టపర్తి: బుద్ధా హెల్త్ ఫౌండేషన్ యోగ టీచర్ల ను ఉద్యోగం పేరుతో మోసం చేసి వారికి చర్యలు తీసుకోవాలని ఏఐవైఎఫ్ నాయకులు ఆ సంస్థ బాధితులు కోరారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ మాధవ రెడ్డికి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి బిల్లు కుళ్లాయప్ప అధ్యక్షుడు ఎస్ రాజా మాట్లాడుతూ నిరుద్యోగులను ఆసరాగా చేసుకొని వారి నుండి ఒక్కొక్కరితో 3 నుండి 5లక్షల రూపాయలవరకు వసులు చేసి వారితో 15నెల యోగ పేరుతో ఉద్యోగం చేయించుకొని వారు పనిచేసిన నెలలకు వేతనాలు ఇవ్వకుండా మోసం చేశారన్నారు. ఉద్యోగానికి ఎటువంటి భద్రతఇవ్వకుండ దాదాపు రాష్ట్రవ్యాప్తంగా 1400మంది ని మోసం చేసిన సయ్యద్ వలి అనే వ్యక్తిని అరెస్ట్ చేసి బాధితులకు న్యాయం చేయాలన్నారు. ఇందుకు ఎస్పి స్పందిస్తూ బాధితులకు న్యాయంజరిగేలా చర్యలు తీసుకుంటామని బాధితులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యోగ టీచర్లు సతీష్,శివకుమారి.లలిత ,హరినాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఇక్బాల్.. నీకు రాజకీయ భిక్ష పెట్టిందే జగన్

విశాలాంధ్ర–హిందూపురం : స్థానిక వైసీపీ కార్యాలయంలో సోమవారం ఏపీ ఆగ్రో సంస్థ చైర్మన్ నవీన్ నిశ్చల్ పత్రికా సమావేశం నిర్వహించారు. నవీన్ నిశ్చల్ మాట్లాడుతూ, యమ్ యల్ సీ. ఇక్బాల్, జగన్ మిమ్మల్ని ఏమి మోసం చేశారు. 2011లో పార్టీ పెట్టినప్పటి నుండి వున్న వాళ్లకు కాదని 15 రోజులు ముందు పార్టీలోకి వచ్చిన నిన్ను 2019 ఎన్నికల్లో హిందూపురం అసెంబ్లీ అభ్యర్థిగా పోటీ చేయించటం తప్పా? ఎన్నికల్లో నీ ఒంటెద్దు పోకడల వల్లనే పార్టీ ఓడిపోయింది. అయినప్పటికీ హిందూపురంలో నిన్ను ఇంఛార్జిగా పెట్టటం జగన్ తప్పా? వెంటనే ఎంఎల్‌సీ ఇవ్వటం తప్పా? మూడు సంవత్సరాలు అవ్వగానే మళ్ళీ 6 సంవత్సరాలు ఎంఎల్‌సీగా అవకాశం పొడగించటం తప్పా? 4 సంవత్సరాల 6 నెలలు నిన్ను హిందూపురం ఇంఛార్జిగా పెట్టటం తప్పా? సీ ఏం ఏ అమన్మెంట్ యాక్ట్ రాష్ట్రంలో అమలు చేయటం లేదని అసెంబ్లీ లో ప్రత్యేక తీర్మానం చేసి, అమలు కాకుండా చూసుకుంటాను అని జగన్ మైనార్టీలకు హామీ ఇవ్వడం తప్పా? ఎప్పుడు ఒక్క మాట అనేవారు నేను నిజాయతీ పరుడని, ఎక్కడ వుంది నికు నిజాయతీ అస్సలు రాజీనామా చేసిన వెంటనే, టిడిపి లోకి జాయిన్ అవ్వకనే, టిడిపి ఆఫీసులో ప్రెస్ మీట్ పెట్టడంలో నీ నిజాయతీ బయట పడిందిదని అన్నారు. ఇప్పుడు కూడా మా జగన్ నీకు ఇచ్చిన అన్ని తిరిగి ఇచ్చేస్తే నీ నిజాయతీకి విలువ. ముస్లిం మైనారిటీ సోదరులకు ఇప్పటికీ జగన్ 4 శాతం రిజర్వేషన్లను కొనసాగిస్తున్నారు. అది తప్పా? సీఏఏ అమైన్మెంట్ యాక్ట్ తెస్తున్న బీజేపీ తో పొత్తు పెట్టుకున్న టీడీపీలోకి వెళ్తున్నారు. మీరు మైనారిటీల సంక్షేమం గురించి మాట్లాడితే ఎలా దయ్యాలు వేదాలు వల్లించినట్లు వుంది అని పేర్కొన్నారు. మా నాయకుడు జగన్ మోహన్ రెడ్డి పెట్టిన బిక్ష నీ రాజకీయ జీవితం అని గుర్తుంచుకో అన్నారు.

ఉడేగోళం వలంటరీలు మూకుమ్మడి రాజీనామా

విశాలాంధ్ర–కణేకల్లు: కనేకల్ మండలం 43 ఊడే గోళం గ్రామం గ్రామ సచివాలయం వాలంటీర్లు 8 మంది సోమవారం తమ పదవికి రాజీనామా చేసిన పత్రం ఇన్చార్జ్ ఎంపీడీవో గూడెన్న కి వాలంటీర్లు గణేష్, అంజలి, అంజేష్, కృష్ణవేణి, సురేంద్ర, జబీనా, రాధిక, రాజన్న అందరూ స్వచ్ఛందంగా రాజీనామా చేసినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వాలంటరీ వ్యవస్థ నీ తీసుకువచ్చి సంక్షేమ పథకాలను నేరుగా ప్రజల ఇంటికి చేర్చేందుకు వాలంటరీ వ్యవస్థను తెచ్చాడు అన్నారు. మా వాలంటరీలతోనే ప్రభుత్వం నుంచి ప్రజలకు అందుతున్న అనేక సంక్షేమ పథకాలను మొన్నటి వరకు అందజేశామన్నారు. ఎన్నికల సందర్భంగా టిడిపి వాలంటీర్లు పాల్గొన రాదని ఎన్నికల కమిషనర్ కు ఫిర్యాదు చేయడంతో ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు అందించడానికి మేము వెళ్ళకుడదని ఆక్షేపణలు పెట్టారు అన్నారు. మేము వాలంటరీగా ఏ ఉద్దేశంతో మమ్మల్ని జగన్మోహన్ రెడ్డి పెట్టారో సంక్షేమ పథకాలను ప్రజలకు అందించి సేవలు చేస్తున్న మమ్మల్ని దూరం పెట్టడంతో వాలంటీర్లుగా మేము ఉండి ఏమి ప్రయోజనం ఏమని రాజీనామా చేసినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ కేశవరెడ్డి. ఉడేగోళం వేమన్న తదితరులు పాల్గొన్నారు.

గుండెపోటుతో జడ్పీటీసీ సభ్యుడు హఠాన్మరణం

విశాలాంధ్ర–పెనుకొండ : పెనుకొండ జడ్పిటిసి సభ్యుడు బోయ శ్రీరాములు (59) సంవత్సరాలు సోమవారం గుట్టురు గ్రామం నుంచి పెనుకొండకు వచ్చి సాయి లాడ్జి వద్ద మిత్రులతో మాట్లాడుతుండగా ఆకస్మికంగా గుండెపోటు రావడంతో అక్కడే ఒరిగిపోయాడు. వెంటనే మిత్రులు హుటాహుటిన ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మరణించినట్లు వైద్యులు నిర్ధారించారు. ఆయన గుట్టురు గ్రామానికి సర్పంచ్ గా పనిచేస్తూ 2005లో పెనుకొండకు జరిగిన ఉప ఎన్నికలలో కాంగ్రెస్ తరపున ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసి పరిటాల సునీత టిడిపి అభ్యర్థి చేతిలో ఓటమి చెందారు. అనంతరం ఆయన చురుకైన రాజకీయాల చేస్తూ తనకంటూ గుర్తింపు తెచ్చుకున్నారు. అనంతరం కాంగ్రెస్ నుంచి వైసీపీ పార్టీలోకి చేరి పెనుకొండ జడ్పిటిసి గా పనిచేస్తున్నారు. అతని భార్య నాగరత్నమ్మ ప్రస్తుతం గుట్టురు సర్పంచిగా పనిచేస్తున్నారు. ఆయన మృతి వార్త తెలుసుకొని పలువురు సంతాపాన్ని ప్రకటించారు. ఆయన మృతదేహానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి మీకు అండగా ఉంటామని మనోధైర్యాన్ని కల్పిస్తూ చేదోడు వాదోడుగా ఉంటామని భరోసా కల్పించారు. రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ మంత్రి ఉషశ్రీ చరణ్, ఆమె భర్త చరణ్ రెడ్డి , పెనుకొండ ఎమ్మెల్యే శంకర్ నారాయణ,మరియు వారి సోదరులు,రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి, హిందూపురం వైసిపి పార్లమెంట్ అభ్యర్థి శాంతమ్మ, హిందూపురం మున్సిపల్ చైర్మన్ ఇంద్రజ,వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ పొగాకు రామచంద్ర, ఎమ్మెల్సీ మంగమ్మ, హిందూపురం పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి బీకే పార్థసారథి, పెనుకొండ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేఅభ్యర్థి సవితమ్మ, ఆమె భర్త వెంకటేశ్వరరావు, నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న అన్ని రాజకీయ పార్టీల నాయకులు చుట్టుపక్కల గ్రామస్తులు పెద్ద ఎత్తున వచ్చి ఆయనకు నివాళులర్పించారు.

వలంటరీలు రాజీనామా

విశాలాంధ్ర–కొత్తచెరువు: కొత్తచెరువులోని రెండవ సచివాలయ పరిధిలోని పలువురు వాలంటరీలో తమ విధులకు రాజీనామా చేశారు. పదిమంది విధులనుండి తప్పుకుంటున్నామని ఎంపీడీవో సిద్ధారెడ్డికి వినత పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల విధులలో తమ పాల్గొనకూడదని, ఈసీ ఆదేశాల జారీ చేసినందున తమ అందరము రాజీనామా చేసి సెల్ఫోన్ ని ఇతర వస్తువులను వారికి అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో చాంద్ భాషా, సునీత, మిగతా వాలంటరీలు, పాల్గొన్నారు.

క్లస్టర్ సమీక్ష సమావేశం

విశాలాంధ్ర – హిందూపురం : పట్టణంలోని ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఆధ్వర్యంలో తెలుగుదేశం కార్యాలయం నందు సోమవారం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ, క్లస్టర్ ఇంచార్జి చంద్ర మోహన్ యాదవ్ ఆధ్వర్యంలో, మూడవ క్లస్టర్ల సమీక్షా సమావేశం నిర్వహించారు. ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంపై ఎమ్మెల్యే బూత్ మరియు యూనిట్ ఇంచార్జిలకు దిశానిర్దేశం ఇచ్చారు.

కన్యాకుమారి పార్లమెంటు అభ్యర్థిని కలిసిన కాపు దంపతులు

విశాలాంధ్ర–కణేకల్లు: కన్యాకుమారి పార్లమెంట్ నియోజకవర్గం నుండి భారతీయ జనతా పార్టీ తరపున ఎం.పి. అభ్యర్థిగా పోటీ చేస్తున్న టువంటి మాజీ కేంద్రమంత్రి పొణ్ రాధాకృష్ణని, తమిళనాడు రాష్ట్రానికి చెందిన నాగర్ కోయిల్ నగరంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి పుష్పగుచ్చం అందజేసిన రాయదుర్గం శాసన సభ్యులు కాపు రామచంద్రారెడ్డి కాపు భారతి దంపతులు. పొణ్ రాధాకృష్ణ కాపు రామచంద్రారెడ్డికి గౌరవపూర్వకంగా శాలు వాతో సన్మానించారు. పలు విషయాలను గురించి చర్చించారని తెలిపారు.

ఎన్నికల ప్రవర్తన నియమావళిని తప్పనిసరిగా పాటించాలి

విశాలాంధ్ర–రాప్తాడు: వచ్చే నెలలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రతి రాజకీయ పార్టీ నాయకులు ఎన్నికల ప్రవర్తన నియమాలని తప్పనిసరిగా పాటించా లని అతిక్రమించిన వారిపై ఎంసీసీ వయలేషన్ మేరకు చర్యలు తీసుకుంటామని -ఎన్నికల రిటర్నింగ్ అధికారి వసంత బాబు అన్నారు. సోమవారం సాయంత్రం రాప్తాడు తహశీల్దార్ కార్యాలయంలో రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశాన్ని తహశీల్దార్ టి.సీతారాం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఎన్నికల ప్రచారంలో రెచ్చగొట్టే విధంగా ప్రసంగించరాదని, ప్రతి రాజకీయ పార్టీ ప్రతినిధులు 48 గంటల ముందుగా ఎన్నికల ప్రచారానికి సంబంధించి వివిధ రకాల అనుమతుల కోసం రిటర్నింగ్ అధికారికి నేరుగా లేదా సువిధ యాప్ ద్వారా దరఖాస్తు చేసుకోవా లన్నారు. ఎన్నికల ప్రచారం మంజూరు అనుమతులు మేరకు నిర్ణీత సమయంలో మాత్రమే ప్రచారం నిర్వహించాలన్నారు. ఎన్నికల కమిషన్ వెబ్సైట్లో ఆన్లైన్ లో అప్డేట్ చేసిన విధంగా నియమించిన రోజులకు వివిధ రకాల అనుమతులు మంజూరు చేస్తామన్నారు ఓటర్లకు డబ్బులు, కానుకలు మొదలగు వాటిని పంపిణీ చేసి ప్రభావితం చేసిన పక్షంలో వివిధ రకాల సెక్షన్ల ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రచారం కోసం పంపిణీ చేసే కరపత్రాల ముద్రణ అనుమ తులు తీసుకోవాలన్నారు. అభ్యర్థి ఖర్చుల వివరాలను తెలియపరచడంతో పాటు రోజువారి ఖర్చులకు సంబంధించి ప్రత్యేక రిజిస్టర్ ఏర్పాటు చేసుకోవాలన్నారు బిల్లులు, ఓచర్లలో అభ్యర్థి సంతకం ఉండాలన్నారు, పోటీ చేసే ప్రతి అభ్యర్థి ప్రత్యేకంగా బ్యాంకు అకౌంటును ఓపెన్ చేసుకోవాలన్నారు. ఈనెల 18వ తేదీన ఎన్నికల నోటిఫికేషన్ వెలబడుతుందని ఈనెల 25వ తేదీ వరకు నామినేషన్లు దాఖలు చేయవచ్చన్నారు. అభ్యర్థులకు సంబంధించిన సివిల్ క్రిమినల్ కేసుల వివరాలను దరఖాస్తులో పొందుపరచాలన్నారు. ఫారం సిక్స్ ఫారం సెవెన్ లను ఒక వ్యక్తి కేవలం 5 దరఖాస్తులను మాత్రమే చేయాలన్నారు. 85 ఏళ్లు పూర్తయిన వారికి, పీడబ్ల్యుడి ఓటర్లకు ఇంటి వద్ద ఓటు వేసే సౌకర్యం కల్పిస్తామన్నారు. పోస్టల్ బ్యాలెట్ కోసం ప్రత్యేక శిబిరంలో పిఓ, ఓపిఓలకు శిక్షణ ఇచ్చే కేంద్రంతోపాటు రిటర్న్ అధికారి కార్యాలయంలో ఏర్పాటు చేస్తామన్నారు. డిస్ట్రిబ్యూటర్ కేంద్రాన్ని ఎస్ఎస్బిఎస్ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేశామన్నారు ఈవీఎం కమిషన్నింగ్ రెండవ రాండమైజేషన్ ప్రక్రియ అనంతపురం జూనియర్ కళాశాలలో నిర్వహిస్తా మన్నారు. రిసెప్షన్ సెంటర్ మరియు ఓట్ల లెక్కింపు జేఎన్టీయూలో ఉంటుందన్నారు.